

నాచారంలో పేపర్లను అందజేస్తున్న సీఐ రుద్వీర్‌కుమార్ తదితరులు

'సాక్షి' ఎడ్యుకేషన్ పేపర్ల పంపిణీ

మల్లాపూర్: మాజీ సైనికుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడాల సంతోష్‌రెడ్డి సేవలు అభినందనీయమని నాచారం ఇన్‌స్పెక్టర్ రుద్వీర్‌కుమార్ కొనియాడారు. నాచారం వెస్లీ స్కూల్‌లో 9,10వ తరగతి విద్యార్థులకు సాక్షి న్యూస్ పేపర్ ఎడ్యుకేషన్ కాపీలను ఏడాది పాటు చందాను తన సొంత డబ్బులను చెక్కు రూపంలో సాక్షి సర్క్యులేషన్ ప్రతినిధి భరత్‌రెడ్డికి అందజేశారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఎడ్యుకేషన్ పేపర్లను విద్యార్థులకు అందజేశారు. జి.కృష్ణారెడ్డి, మామిడాల రాజారెడ్డి, హెచ్‌ఆర్.మోహన్, శేఖర్‌రెడ్డి, జూపల్లి నరేష్, లోకేందర్‌రెడ్డి, రాజు గుప్తా, సాయి ప్రసాద్‌రెడ్డి, విజయ్‌కుమార్‌సింగ్, సాయిచంద్, శేషు, స్రవంతి, శ్రీనాథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించండి



మంత్రి పొన్నంకు వినతిపత్రం ఇస్తున్న బొజ్జ రమేష్

మల్లాపూర్: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర ఇన్‌చార్జ్ బొజ్జ రమేష్ వినతిప్రతం అందజేశారు. రాష్ట్రంలో రూ.6.50 లక్షలకు పైగా ఆటో కార్మికులు ఉన్నారని, ఓలా, ఊబర్, రాపిడోలు వచ్చి ఆటో కార్మికులకు సరిగ్గా గిరాకీ లేక ఈఎంఐలు, ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజులు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికులకు ప్రతినెల రూ.10 వేలు జమ చేయాలన్నారు. ఆటో కార్మికులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. డీజేఎస్ ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ఇన్‌చార్జి సయ్యద్ మజీద్, ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్, సంజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



రైల్వే పాఠశాలల్లో విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం



టీచర్స్‌డే వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



ఉపాధ్యాయులకు పాదాభివందనం చేస్తున్న విద్యార్థులు



న్యూ లిల్లీ పాఠశాలలో ఉపాధ్యాయులకు సత్కారం..

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం విద్యార్థులు, అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంపాలన దినోత్సవంలో భాగంగా అధ్యాపకులు, ఉపాధ్యాయులుగా అధికారులుగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. పలుచోట్ల విశ్రాంత ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



త్రివేణి పాఠశాలలో..



సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో..



పాఠశాల చైర్మన్‌గోపాల్‌రెడ్డి సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



కాకతీయస్కూల్‌లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు



ఉప్పల్ బబుల్జ్ స్కూల్‌లో..

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మల్లాపూర్ వీఎస్‌ఆర్ గార్డెన్‌లో జరిగింది. గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై 463 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఉప్పల్ మండల తహసీల్దార్ వాణిరెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెన్‌శేఖర్, బన్నాల గీత, బండారు శ్రీవాణి, కక్కిరేణి చైతన్య, మందముల రజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి..



మాట్లాడుతున్న బొజ్జ యాదగిరి

మల్లాపూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెండు రాష్ట్రాల్లోని ప్రజలకు తీవ్ర ఆస్తినష్టం, ప్రాణనష్టం జరిగింది. బాధితులను రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదుకోవాలని దళిత జన సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొజ్జ యాదగిరి అన్నారు. గురువారం నాచారంలోని దళిత జన సమితి జాతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వరదలో మరణించిన కుటుంబానికి రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.5 లక్షలు ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి బావులపల్లి గంగాధర్, బీసీ రాష్ట్ర నాయకులు సంపత్, గద్దల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



రైల్వే కల్వర్ట్ వద్ద నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: బండచెరువు దిగువ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ఉన్న ముంపు సమస్య పరిష్కారానికి నిపుణులతో చర్చించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం షిరిడీనగర్, కళ్యాణ్‌నగర్ ప్రాంతంలోని నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలా సాఫీగా కాకుండా మలుపు తిరిగి ఉండటంతో వర్షపునీరు సాఫీగా వెళ్లే అవకాశాలు తగ్గాయన్నారు. బాక్స్‌డ్రైన్స్‌తో శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. నాలాకు ఇరువైపులా నివాసాలు ఉండటం, కొన్ని కాలనీల్లో అసోసియేషన్ కోర్టుకు వెళ్లడంతో నాలా విస్తరణ పనులు కూడా సాధ్యం కాలేదన్నారు. బండచెరువు కింది ప్రాంతంలో నీరు సాఫీగా ఉండే మార్గం అన్వేషించాల్సిన అవసరముందని, దీనిని ఇంజినీరింగ్ రంగంలోని నిపుణులు, సీనియర్ అధికారులతో కలిసి చర్చిస్తానన్నారు. ఆర్పీఎఫ్ స్థలంలో నుంచి వచ్చే నీరు కూడా షిరిడీనగర్ నాలాలోకి చేరుతుండటంతో సమస్య ఎక్కువైందన్నారు. ముంపు సమస్య పరిష్కారమే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభిస్తానన్నారు. డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో ఎమ్మెల్యే పర్యటన..



బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ స్వర్ణాంధ్ర కాలనీలో జరుగుతున్న ఎస్‌ఎన్‌డీపీ ప్రాజెక్టు బాక్స్‌డ్రైన్ పనులను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాక్స్‌డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు క్రాసింగ్ కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని, త్వరలోనే బాక్స్‌డ్రైన్ పనులు పూర్తవుతాయన్నారు. డీఈ వేద కుమారి, బీఆర్‌ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, జీకె. హన్మంతరావు, మేకల రాముయాదవ్, శ్యామ్, ఢిల్లీ పరమేష్, శరణాగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రొ. కోదండరాంకు శుభాకాంక్షలు



అల్వాల్: తెలంగాణ ఉద్యమసారధి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జన్మదినం సందర్భంగా గురువారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా టీజేఎస్ నాయకులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఏర్పుల దయాకర్, రెడ్డిపల్లి శ్రీనివాస్, దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవయ్య చిత్రపటానికి పాలాభిషేకం



గౌతంనగర్: దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో ఎన్‌ఎఫ్‌ఐఆర్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. న్యూ పెన్షన్ స్కీమ్ నుంచి యునిఫైడ్ పెన్షన్ స్కీమ్‌లోకి తమను తీసుకోవడానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. నాగేశ్వర్‌రావు, తులసి, చిట్టి భీమయ్య, వేణు, హరికృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ పర్యటించారు. గురువారం స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, సీసీరోడ్లు వేయాలని కార్పొరేటర్‌ను కోరగా.. సానుకూలంగా స్పందించిన ఆమె త్వరలోనే డ్రైనేజీ, రోడ్లు వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాలనీవాసులు సంపత్, సుబ్రహ్మణ్యశర్మ, దయానందగౌడ్, మురళీకృష్ణ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించాలి

గణేష్ మండప నిర్వాహకులతో డీసీపీ సమావేశం



మాట్లాడుతున్న డీసీపీ పద్మజ

కుషాయిగూడ: గణేష్ ఉత్సవాల సందర్భంగా మండప నిర్వాహకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు పోలీసులకు సహకరించాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజ కోరారు. చర్లపల్లి శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో గురువారం గణేష్ మండపాల నిర్వాహకులు, భాగ్యనగర ఉత్సవ కమిటీ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించి మాట్లాడారు. అందరి సహకారంతో గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డీజేలకు అనుమతులు లేవని, అత్యవసర పరిస్థితుల్లో 100 కాల్ చేయాలని ఆమె సూచించారు. కుషాయిగూడ ఏసీపీ మహేష్, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, వెంకటయ్య, నాగరాజు, శ్రీనివాస్, సందీప్, ఎస్సైలు వెంకన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపయ్యకు జై !

మట్టి గణపతులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు మట్టి గణపతులను పంపిణీ చేశారు. మట్టి ప్రతిమలను పూజించడంతో సకల శుభాలతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని సూచించారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలువురు విజ్ఞప్తి చేశారు.

– మౌలాలి, రామంతాపూర్, అల్వాల్



మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతి



కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్.



కార్పొరేటర్ రాజ్యలక్ష్మి..



కార్పొరేటర్ శ్రీవాణి..

కాలనీల్లో అంధకారం

కుషాయిగూడ: వెలగని వీధి దీపాలతో వీధుల్లో కమ్ముకుంటున్న చీకట్ల మూలంగా చర్లపల్లి డివిజన్ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు నెలలుగా కాలనీవాసులు ఇబ్బందిపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్, సాయినగర్, సోనియాగాంధీనగర్, నాగార్జుననగర్, చక్రిపురం, ద్వారకపురి, మధురానగర్, మారుతీకాలనీ, మింట్ కాలనీ, చర్లపల్లి, చిన్న చర్లపల్లి, నేతాజీనగర్, వెంకట్‌రెడ్డినగర్, ఇందిరాగృహకల్ప కాలనీల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మూడు గంటలు విద్యుత్ అంతరాయం..

మల్కాజిగిరి: అధికారుల మధ్య సమన్వయ లోపంతో వసంతపురి సబ్‌స్టేషన్ పరిధిలో మూడు గంటలు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బీజేఆర్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు జరుగుతున్న సందర్భంగా అండర్ గ్రౌండ్‌లో ఉన్న విద్యుత్ తీగలు తెగిపోయాయి. సంబంధిత సెక్షన్ ఏఈని వివరణ కోరగా.. పనులు జరుగుతున్న సమయంలో విద్యుత్ తీగలు తెగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, మరో ఫీడర్ ద్వారా విద్యుత్‌ను సరఫరా చేశామన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్‌లోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ పార్కు అభివృద్ధి పనులను వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామని వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పార్కు పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు షేక్ ముంతాజ్, కార్యదర్శి ఎస్‌బీఎస్ సుబ్రహ్మణ్యం, కోశాధికారి రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు



జేసీబీతో ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

బోడుప్పల్: బోడుప్పల్ బంగారు మైసమ్మ దేవాలయం నుంచి చెంగిచర్ల వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న రోడ్డు ఆక్రమణలను గురువారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామలింగం మాట్లాడుతూ.. 100 అడుగుల రోడ్డు వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, రోడ్డును ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాలు, షెడ్డులను తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్‌లో విద్యార్థుల ప్రతిభ



ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థులు

మల్లాపూర్: వాలీబాల్ అండర్–14, బాలురు, బాలికల టీమ్ మల్లాపూర్ మోడ్రన్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. మొదటి స్థానం కైవసం చేసుకుని ట్రోఫీని అందుకున్నారు. మేడ్చల్ జిల్లా స్థాయి లెవల్‌కు కూడా ఎంపిక కాగా.. విద్యార్థినీవిద్యార్థులను పాఠశాల చైర్మన్ ముత్యంరెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. పీఈటీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి అదృశ్యం

మల్కాజిగిరి: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. శివపురి కాలనీకి చెందిన స్వప్న పెద్ద కుమారుడు సందీప్(17) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఈనెల 4న ఉదయం ఆమె పనికి వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చింది. ఇంట్లో కుమారుడి బట్టలు కనిపించకపోవడంతో అనుమానం వచ్చి కాలేజీకి ఫోన్ చేయగా.. వారు రాలేదని సమాధానం ఇచ్చారు. ఫోన్‌చేస్తే స్విచ్ఛాప్ రావడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో...



ఇక్బాల్

ఇందిరానెహ్రూనగర్‌కు చెందిన మసూద్ మొహిద్దీన్ సోదరుడు మహ్మద్ ఇక్బాల్(36) మానసిక స్థితి సరిగ్గాలేకపోవడంతో ఇంటివద్దే ఉంటున్నాడు. కాగా అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వస్తుంటాడు. ఈనెల 3న బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేడ్కర్‌నగర్ నూతన కార్యవర్గం ఎన్నిక



కార్పొరేటర్లకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ అధ్యక్షులు

బోడుప్పల్: అంబేడ్కర్‌నగర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊరటి మహేష్, ఉపాధ్యక్షులుగా నాగయ్యపల్లి నర్సింహులు, యాకయ్య, ఓరుగంటి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే రహీం, కోశాధికారిగా నరేష్, ముఖ్య సలహాదారులుగా ఆకుల ఆంజనేయులు, మల్లేష్, శ్రీశైలం, చాకలి శ్రీరాములు, రాజమల్లు, శివకుమార్, బండి హనుమంత్, లక్ష్మీనర్సయ్య, సంయుక్త కార్యదర్శులుగా భూపతి శ్రీను, ఎండి అంజిత్, సురేష్, పిట్టల మధు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వాసునురి సన్ని, చిన్న, రాములు, అనిల్ ఎన్నికయ్యారు. అనంతరం అంబేడ్కర్‌నగర్ వీధి సూచిక బోర్డులను ఏర్పాటు చేయగా.. కార్పొరేటర్లు బొమ్మక్ కల్యాణ్‌కుమార్, రాసాల వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు. నూతన కమిటీని ఈ సందర్భంగా అభినందించారు.

గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులపై దాడి..

ఆందోళన చేపట్టిన బాధితులు, సీఐ జోక్యంతో విరమణ

ఉప్పల్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులపై దాడిని నిరసిస్తూ బాధితులు గురువారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని పట్టుబట్టారు. ఉప్పల్ నల్ల చెరువు బేబి పాండ్ వద్ద ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన మేయర్ గద్వాల విజయలక్ష్మికి బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు స్థానిక సమస్యలను వివరించారు. ప్రజా సమస్యలను మేయర్ దృష్టికి తీసుకొచ్చి, ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. మేయర్ వెళ్లిన అనంతరం కాంగ్రెస్ నేతలు దాడికి దిగారని, బాధితులు ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై ప్రశ్నించినందుకే దాడిచేసి గాయపరిచారని దీంతో ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి స్వయంగా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ముగ్గురిపై కేసు నమోదు..

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు రేవల్లిరాజుపై దాడి చేసిన వారిలో మంద మురళీ కృష్ణారెడ్డి, ఈగ అంజయ్య, నక్క శివలపై కేసు నమోదు చేశామని ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి చెప్పారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ డివిజన్ పరిధిలో సివరేజ్, సీసీ రోడ్లు పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా తయారవుతున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకుని నిధులు మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌లతో కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు చిలుకానగర్ ప్రధాన రహదారి ఉప్పల్ కావేరినగర్ కల్వర్టు నుంచి చిలుకానగర్ వివేకానంద విగ్రహం వరకు రోడ్డును మేయర్ పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన ప్రతిపాదనలను పంపాలని జోనల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.



మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

బీఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, మాస శేఖర్, కొండల్‌రెడ్డి, పిట్టల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్



కాప్రా చెరువు వద్ద..



నల్ల చెరువు వద్ద మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యే బండారి

కాప్రా: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాప్రా చెరువులో నిమజ్జన ఏర్పాట్లను నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పరిశీలించారు. గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిపి కాప్రా చెరువు వద్దకు చేరుకుని ప్రశాంతవంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని, నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, పోలీసు అధికారులు, కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

స్వల్ప ఉద్రిక్తత..

ఉప్పల్: వినాయక ఉత్సవాల్లో బాగంగా చెరువులు, బేబి పాండ్ల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్లిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటన ఉద్రిక్తతకు దారి తీసింది. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగడం లేదని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వాటిని కూడా పరిశీలించాలని బీఆర్‌ఎస్, బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, బీజేపీనేతలు ప్రశ్నించడంతో కాంగ్రెస్ శ్రేణులు వారిని నిలువరించే ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య తోపులాటతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అప్రమత్తమైన ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డిలు పరిస్థితిని చక్కదిద్దారు.

తొలిసారిగా ఏర్పాట్ల పరిశీలన..

మొదటిసారి ఏర్పాట్లను పరిశీలించిన మేయర్ సీఎం స్వయంగా అన్ని విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేసారని దీనిలో భాగంగానే గురువారం ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని అన్ని చెరువులు, బేబి పాండ్స్‌లను పరిశీలించినట్లు వివరించారు. అన్ని ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు సూచించారు. డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.